17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 25 మే 2024 | పేజీలు 8

మోడల్ కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు

కౌంటింగ్ ప్రక్రియపై హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ చాలా ఉపయోగం

- నియోజక వర్గ కౌంటింగ్ సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకుని పూర్తి అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

5 లో

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సన్నద్ధం కండి

జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్న్యూస్: సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను రిటర్నింగ్ అధికారులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాల పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులుతో కలసి పుంగనూరు,నగిరి, జీడి నెల్లూరు, పూతలపట్టు,-పలమ నేరు, కుప్పం నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశమై కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి సిబ్బంది నియామకం, సిబ్బంది ర్యాండమైజేషన్, కౌంటింగ్ సిబ్బంది శిక్షణ తరగతుల నిర్వహణ, కౌంటింగ్ హాల్ నందు వీడియోగ్రఫీ, సీసీ కెమెరాలు ఏర్పాటు, నియోజక వర్గ స్థాయిలో శాంతి భద్రతల నిర్వహణ కౌంటింగ్‌కి రాజకీయ పార్టీల తరఫున ఏజెంట్లను నియామకం సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారులు బాధ్యతతోచేయాలని, కౌంటింగ్ నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. సజావుగా కౌంటింగ్ నిర్వహణకు

మిగతా 2లో

రైతుల వైపు కన్నెత్తి చూడని

వ్యవసాయాధికారులు

పంట సాగులో మెలకువలు తెలపడంలో నిర్లక్ష్యం
పెరుగుతున్న పెట్టుబడులు...
తగ్గుతున్న పంట దిగుబడులు
అప్పులపాలవుతున్న రైతన్నలు..

వేసవైనా... వర్షం వచ్చినా... రైతుల వైపు కన్నెత్తి చూడం... మేమే అధికారులం... వ్యవసాయ అధికారులం... కాలం కరిగిపోతోంది.... ఖాతా నిండుతోంది... ఇక రైతుతో పనేముంది... అన్న ధోరణితో వ్యవసాయ శాఖ ప్రతి ఏటా అన్నదాతల్ని నట్టేట ముంచుతోంది... సీజన్ ప్రారంభం ముందు... అన్నదాతల్ని అప్రమత్తం చేయాల్సిన ఆ శాఖ నిద్రమత్తులో జోగడం పరిపాటిగా మారింది... నిర్లక్ష్య ధోరణితో కర్షకుల్ని కష్టాల్లోకి నెడుతోంది.

వి.కోట, మేజర్న్యూస్: చిత్తూరు జిల్లా వి.కోట మండలం వర్షాధార, బోరు ఆధార పంటల సాగులో జిల్లాలోనే ప్రసిద్ధి. రకరకాల వాణిజ్య పంటలను విస్తారంగా రైతులు సాగు చేస్తారు. ప్రధానంగా ఖరీఫ్ సీజన్‌లో అధికంగా వేరుశనగ పంట సాగు చేస్తారు. అంతే కాకుండా వాణిజ్య పంటలైన బీన్స్, క్యాబేజ్, కాకర, బీర, సోర, టమోటా తదితరుల పంటలు అధిక మొత్తంలో సాగు చేస్తారు. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ శాఖ విధిగా రైతులను అప్రమత్తం చేయాలి. భూసార పరీక్షలు జరపాలి. భూమిలోని స్థూల,సూక్ష్మ, సహపోషకాల స్థాయిని గుర్తించాలి. ఆ మేరకు ఎరువులు సిఫారసు చేయాలి. పంటల సమగ్ర యాజమాన్యంపై రైతులను అప్రమత్తం చేయాలి. అయితే అదేమీ పట్టదు. తొలకరి తొంగి చూసినా వ్యవసాయ శాఖ పట్టించుకోదు. సీజన్ సమీపించిన రైతుల గోడు అధికారులకు వినిపించదు. ఏముంది కాలం కరుగుతోందా... జీతం ఖాతాకు జమవుతోందా? రైతుతో పనేముంది.. అన్న వైఖరితో వ్యవసాయశాఖ అధికారులు వ్యవహరించడంపై కర్షకులు మండిపడుతున్నారు. అన్నదాతల సాగు మెలకువలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం మండల, గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులను నియమించిన అన్నదాతలకు అక్కరగా రాకపోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యజాఢ్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పంట సాగులో మెలకువలు కొరవడటంతో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. దిగుబడులు తగ్గిపోతున్నాయి. రైతులు అప్పులు పాలవ్వాల్సిన దుస్థితి నెలకొంటుంది. జిల్లా ఉన్నతాధికారులు సైతం

మిగతా 2లో

కౌంటింగ్ ప్రక్రియ

విజయవంతంగా పూర్తి చేయడమే లక్ష్యం

- ప్రజలు పట్ల బాధ్యతతో స్పెషల్ పార్టీ విధులు నిర్వర్తించాలి...
విధుల్లో తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవు
- స్పెషల్ పార్టీ పోలీసులతో సమావేశంలో ఎస్పీ దిశ నిర్దేశం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:

కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడమే జిల్లా పోలీసుల ముందున్న ప్రధాన లక్ష్యమని, విధుల్లో ఉన్న పోలీసులు ప్రవర్తన వల్ల ఎలాంటి సమస్య ఉత్పనం కాకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో నాలుగో తేదీ జరగనున్న ఓట్లు లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పెషల్ పార్టీ పోలీసులతో శుక్రవారం ఎస్పీ సమావేశం నిర్వహించి శాంతి భద్రతల పరిరక్షణే స్పెషల్ పార్టీ పోలీసుల ప్రథమ కర్తవ్యం దిశా నిర్దేశం చేశారు.

2 లో

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

వేయి కళ్ళ దుత్తలతో గంగమ్మను వేడుకున్న సుగుణమ్మ

2 లో

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సన్నద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి)

అవసరమైన సిబ్బంది నియామకం పై దృష్టి పెట్టాలన్నారు. కౌంటింగ్ సూపర్వైజర్స్, అసిస్టెంట్ సూపర్వైజర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్,మైక్రోఅబ్జర్వర్లు స్ట్రాంగ్ రూమ్ ఇంచార్జి, సిబ్బంది నియామకం పూర్తి చేయాలన్నారు.కౌంటింగ్ నిర్వహణకు కేటాయింప బడ్డ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ చేసిన అనంతరం జిల్లాస్థాయి లో ఈనెల 28 న మొదటి విడత శిక్షణ తరగతులునిర్వహించ నున్నట్లు తెలిపారు. రెండో విడత శిక్షణ తరగతులు జూన్ 3న అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు వారి నియోజక వర్గానికి సంబంధించి కౌంటింగ్ అసెంబ్లీ, పార్లమెంటు, విడివిడిగా జరుగుతుందని అందుకు అవసంమైన పూర్తి సిబ్బంది నియామకంను పూర్తి చేసుకోవాలని తెలిపారు.. ప్రతి కౌంటింగ్ హాల్ నందు వీడియోగ్రఫీ తో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనన్నారు. కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన కంప్యూటర్స్, ఇంటర్నెట్ సౌకర్యం, కౌంటింగ్ కు అవసరమైన టేబుల్స్,కుర్చీల ఏర్పాటు తదితర అంశాలన్నిటిని సంబంధిత ఆర్వోలు ముందస్తుగా సరి చూసు కోవాలని తెలిపారు.సిబ్బందికి గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు కౌంటింగ్ సంబంధించి ఏజెంట్ల నియామకంలో రిటర్నింగ్ అధికారికి ముందస్తుగా దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ లో ప్రతి రౌండ్ వారీ గా సమాచారాన్ని మీడియా సెంటర్ కు చేరవేసేందుకు సమాచార శాఖ తరపున ప్రతి నియోజకవర్గానికి ఒకరిని నియామకం చేయడం తెలిపారు. నియోజక వర్గాలలో శాంతిభద్రతల నిర్వహణ కు రిటర్నింగ్ అధికారులు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు.. కౌంటింగ్ కు ముందు గా విడుదలయ్యే ఎగ్జిట్ పోల్స్ నేపథ్యంలో జిల్లాలో ఎక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉంటూ లా అండ్ ఆర్డర్ ను నిర్వహించాలన్నారు.

కౌంటింగ్ అబ్జర్వర్ల నియామకం.... సాధారణ ఎన్నికల కౌంటింగ్ కోసం ఎన్నికల కమిషన్ జిల్లాకు ఐదు మంది పరిశీలకులను నియామకం చేయడం జరిగిందన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి అబ్జర్వర్ గా ఎం.డి సాదిక్ అలం, ఐఏఎస్. పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి కవిత ఎస్ మన్నికేరీ, ఐఏఎస్., పలమనేరు, -కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాలకు డా. బి.కె. మమతా, ఎస్ సి ఎస్., నగరి అసెంబ్లీ నియోజక వర్గానికి డా. భరత్ భూషణ్, ఎస్ సి ఎస్., గంగాధర నెల్లూరు, పూతల పట్టు అసెంబ్లీ నియోజక వర్గాలకు అఖౌరి శశాంక్ సిన్హా, ఎస్ సి ఎస్. లను నియామకం చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ బి.పుల్లయ్య,అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ,రిటర్నింగ్ అధికారులు మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వెంకట శివ,చిన్నయ్య మనోజ్ రెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల వైపు కన్నెత్తి చూడని వ్యవసాయ శాఖ అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

మండలాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టడం లేదు. సీజన్ ముందు రైతులను పట్టించుకోవడం లేదు. అరా కొర సమావేశాలతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం మండల, గ్రామస్థాయి వ్యవసాయ శాఖ అధికారులకు వరంగా మారింది. అడిగే వారు లేరన్న ఉద్దేశంతో అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న చందంగా తయారయింది. ఏది ఏమైనా తొలకరి పలకరించడంతో వర్షాలు మోస్తారుగా కురుస్తున్నాయి. ఉష్ణతాపం నుండి రైతులకు ఉపశమనం కలిగింది. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూముల్లోకి ఇంకెలా ఒంటి మడక విధానాన్ని రైతుల్లో విస్తృతంగా తీసుకెళ్లాలి.

అప్పుడే తీవ్ర వర్షాభావ, బెట్టు పరిస్థితులు నెలకొంటే పంటను కాపాడుకునేందుకు అవకాశం ఉంది. ఇలాంటి రైతు ప్రయోజనకర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి పెట్టడం లేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి నిర్లక్ష్యజాడ్యంతో రైతుల నోట్లో మట్టి కొట్టేలా వ్యవహరిస్తున్న వ్యవసాయ అధికారులపై కఠిన చర్యలు తీసుకొని అన్నదాతల సాగులో భాగస్వాములు చేయాలని రైతులు కోరుతున్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

పుత్తూరు, మేజర్‌న్యూస్:

రాష్ట్రీయ సేవా సమితి మహిళా పొదుపు సంఘాల సభ్యులు వడమాల పేట మండలం ఎస్ బిఆర్ పురం గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నోరు, గొంతు, గర్భాశయం ముఖ ద్వార సమస్యలు, బిపి, షుగర్, హెపటైటిస్ వంటి ఏడు రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వెంకయ్య బాబు మాట్లాడుతూ గత సంవత్సరం రోజులుగా రాస్ ద్వారా ప్రతినెల ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, ప్రత్యేకంగా మహిళలకు దైనందిక జీవితంలో ఏదో ఒక ఆరోగ్య సమస్యలకు గురి అవుతున్నారని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అలాగే క్యాన్సర్ గురించి అవగాహన తీసుకోవాలని తెలిపారు. నీ వాయిస్ శిబిరంలో సుమారు 150 మంది మహిళలు, పురుషులు పాల్గొని చికిత్స పొందారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, నాగరాజు ఆదేశాల ప్రకారం ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమరావతి, రెడ్డి కుమారి, రూపేంద్ర, రాస్ అధికారులు రవి, ప్రకాష్, మీనా, ఏం ఎల్ హెచ్ పి ప్రియా, లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ గంగమ్మను వేడుకున్నారు. శుక్రవారం ప్రత్యేక అభిషేకంలో పాల్గొని, వేయి కళ్ళ దుత్తలు నెత్తిను ఉంచుకొని అమ్మవారిని వేడుకున్నారు. శ్రీతాతయ్యగుంట గంగమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జూన్ 4న వచ్చే ఫలితాలలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ప్రజాపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కోరిన కోరికలు తీర్చే గంగమ్మ తల్లి ఆశీస్సులతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, బివి కీర్తి పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడమే లక్ష్యం

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడమే జిల్లా పోలీసుల ముందున్న ప్రధాన లక్ష్యమని, విధుల్లో ఉన్న పోలీసులు ప్రవర్తన వల్ల ఎలాంటి సమస్య ఉత్పనం కాకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో నాలుగో తేదీ జరగనున్న ఓట్లు లెక్కింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పెషల్ పార్టీ పోలీసులతో శుక్రవారం ఎస్పీ సమావేశం నిర్వహించి శాంతి భద్రతల పరిరక్షణే స్పెషల్ పార్టీ పోలీసుల ప్రథమ కర్తవ్యం దిశా నిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ అనుకోని సంఘటనలు ఎదురైన శాంతి భద్రతలకు సమస్యలు ఏర్పడినప్పుడు స్పెషల్ పార్టీ పోలీసులు వెళ్లాల్సి ఉంటుందన్నారు. గతంలో ఎస్టిఎఫ్ సిబ్బంది ఎలాంటి రీమార్క్ లేకుండా ఎస్పీలు వద్ద పనిచేశారని, జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలో ఇదే స్ఫూర్తితో కీలకమైన ఈ పది రోజులు విధులు నిర్వహిస్తూ అందరికీ మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. అందరూ చదువుకున్న విజ్ఞానవంతులని, జిల్లాలో ఎస్టీఎఫ్ లో మీరేం చేసిన దాని ప్రభావం జిల్లా పోలీసులపై ఉంటుందన్నారు. పోలీసుల ప్రవర్తన వలన ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పెషల్ పార్టీ పోలీసుల ను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉంటూ జిల్లా వ్యాప్తంగా ఎటువంటి సవాలునైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

స్పెషల్ పార్టీ టీంతో ఒకరికి నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పాలని డీఎస్పీని ఆదేశించారు. జిల్లా పోలీస్ యంత్రాగానికి స్పెషల్ పార్టీ పోలీసులు ఒక ఆయుధం లాంటివారని, ఎంతమంది ఉన్నారో ఏ ఏ డ్యూటీలు చేస్తున్నారని ఒకసారి తనిఖీ చేసుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ప్రణాళికను సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసరావు ఏఆర్, ఏఆర్ డిఎస్పిలు రవీంద్రారెడ్డి, రమణయ్య, ఆర్ఐలు హరికృష్ణ, రమణ, రమణారెడ్డి, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్డెన్ అండ్ సెర్చ్

31 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సీజ్ చేసి కేసు నమోదు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కౌంటింగ్ ప్రక్రియ దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగర్లు, అనుమానితులను గుర్తిస్తూ ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో విస్తృతంగా పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ రామారావు ఆధ్వర్యంలో జీవకోన రాజీవ్ గాంధీ కాలనీ ప్రాంతాలలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి 19 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు సీజ్ చేసి ఒక కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే తిరుమల టూ టౌన్ పరిధిలో సీఐ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ ప్రాంతంలో 12 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి ముగ్గురు అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు.

ఆటపాటలతో ఆహ్లాదంతో పాటు వ్యక్తిత్వ వికాసం

పలమనేరు, మేజర్‌న్యూస్: ఆటపాటల ద్వారా పిల్లల్లో ఆహ్లాదం కలిగించడం తోబాటు వ్యక్తిత్వాన్ని కూడా వికసింప చేయవచ్చునని తెలుగు సాహిత్య సంస్కృతికసమితి అధ్యక్షులు పి.తులసి నాదం నాయుడు అన్నారు. గత పది రోజులుగా కళామందిరంలో జరుగుతున్న నైతిక విలువల పై ఉచిత శిక్షణలో భాగంగా శుక్రవారం పిల్లలకు పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కథలు పద్యాలు ఆటలు పాటలు మొదలైె నవి పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందిస్తామన్నారు. శిక్షణ అంశాలపై నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సంస్థ కార్యదర్శి పుష్పబహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖరయ్య, సిద్ధార్థ, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ దృష్ట్యా బాణా సంచాలు విక్రయించరాదు, పేల్చరాదు

చౌడేపల్లి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మండలంలో ఎక్కడా బాణాసంచాలు కాల్చరాదు విక్రయించరాదని తహసిల్దార్ శివరాముడు హెచ్చరించారు. శుక్రవారం ఈ మేరకు పట్టణంలోని టపాకాయలు విక్రయించే దుకాణదారులతో సమావేశం జరిగింది ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పట్టణంలో ర్యాలీలు టపాకాయలు పేల్చడం విక్రయించడం వంటివి జరగరాదన్నారు. ఎవరైనా అలా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టపాకాయల దుకాణ దారులు పాల్గొన్నారు.

ఆదిపరాశక్తి రేణుక మాత పరమేశ్వరాలయంలో తపస్సు

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్ధగుంట గ్రామంలో వెలసిన ఆదిపరాశక్తి రేణుక మాత తిరుణాల సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద రేణుకమ్మ ముగ్గు వేయుట, రేణుక దేవి ముగ్గు తీయట, జమదగ్ని, తపస్మాను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్తిక చక్రవర్తి పరుశురామ్ యుద్ధం నిర్వహించారు. ఉభయ దాతలు ఎంపీపీ లతా బాలాజీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం

చౌడేపల్లి, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ దేవస్థానం నందు శుక్రవారం కావడం తో మూలవిరాట్‌కు పంచా మృతాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అందులో ఉభయ దారులు 25 మంది దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా పాలకమండలి చైర్మన్ నాగరాజ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి పాల్గొన్నారు.

పీఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బంది రెండవ దఫా శిక్షణ

- గైర్హాజరైన 14 మందికి షోకాజ్ నోటీసులు జారీ.... 5 మంది సస్పెండ్
- పోలింగ్ విధులకు గైర్హాజరైన 272 మందికి షోకాజ్ నోటీస్ లు జారీ చేసిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా పిఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బందికి ఇచ్చిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 14 మందికి షోకాజ్ నోటీసులు కలెక్టర్ జారీ చేయగా అందులో వారు సమర్పించిన వివరణ సంతృప్తికరంగా లేనందున 5 మందిని సస్పెండ్ చేసినట్లుగా, పోలింగ్ విధులకు గైర్హాజరైన 272 మందికి షోకాజ్ నోటీస్ లు జారీ చేసినట్లుగా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ అనేది ప్రజాస్వామ్యంలో ఒక గొప్ప బాధ్యతతో కూడిన కర్తవ్యమని, ఉద్యోగులు తమకు కేటాయించబడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. కానీ కొందరు పిఓ, ఏపీఓ, పోలింగ్ సిబ్బంది వారికి ఏర్పాటు చేసిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 14 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని, అందులో వారు సమర్పించిన వివరణ సంతృప్తికరంగా లేనందున 5 మందిని సస్పెండ్ చేనినట్లుగా కలెక్టర్ తెలిపారు. అలాగే పోలింగ్ విధులకు గైర్హాజరైన 272 మందికి వ్రాత పూర్వక సంజాయిషీ కొరకు అందర్ సెక్షన్ 134 ప్రకారము షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, దీనికి 5 రోజులలో వారి నుండి సంతృప్తికరమైన సమాధానం రాకపోయిన యెడల ఎన్నికల విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించినందు వలన ఎన్నికల నియమావళి ప్రకారం తగు చర్యలు గైకొనబడునని కలెక్టర్ తెలిపారు.

సోలార్ పెండింగ్ పనులను పూర్తి చేయండి

నగపాలక కమిషనర్ అదితి సింగ్

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: పెండింగ్లోని సోలార్ ప్లాంట్ పనులను ప్రత్యేక చొరవ తో త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులు ఆదేశించారు. తూకివాకం వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న 6 మెగా వాట్స్ గ్రౌండ్ మౌంట్ సోలార్ ప్రాజెక్ట్ పనులను, వినాయకసాగర్ వద్ద గల 5 ఎం.ఎల్.డి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని శుక్రవారం కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ సోలార్ ప్రాజెక్ట్ పనులు ఆలస్యం కావడంతో పరిశీలించి కాంట్రాక్టర్ పై అసహనం వ్యక్తం చేస్తూ, మరో నెలలోపు ప్రాజెక్ట్ పూర్తికాకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక సాగర్ వద్దనున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి, మరికొన్ని పనులు పెండింగులో వున్న విషయాన్ని ప్రస్థావిస్తూ పూర్తిస్థాయిలో కేంద్రాన్ని ప్రయోజనంలోకి తీసుకురావాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజీ, డిఈ విజయ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవం

పలమనేరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పలమనేరు నందు శుక్రవారం జాబ్ అచీవర్స్ డేను ఘనంగా ప్రిన్సిపల్ మహమూద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో మనోజ్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా పలమనేరుకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త పవన్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలలోని వివిధ కోర్సులలో తృతీయ సంవత్సరం చదువుతూ విస్ట్రాన్, ఆవిజా కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ ఉద్యోగ ఎంపికలో అర్హత సాధించిన 70 మంది విద్యార్థినులకు అప్పాయింట్ మెంట్ ఆర్డర్ కాపీని ఆర్డీవో మనోజ్ రెడ్డి, పవన్ కుమార్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఆర్డీఓ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని విద్యార్థినులు చిన్న వయస్సులోనే ఉద్యోగాలు సంపాదించడం వల్ల త్వరగా కెరీర్‌లో పై స్థానాలకు చేరుకునే అవకాశం ఉన్నదని చెప్పారు. విద్యార్థినిలు ఇంకను చదువుకొని ఉద్యోగాలు పొందాలని వారు ఆకాంక్షించారు. కళాశాలలో 70 మందివిద్యార్థినీలకు ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమూద్, విభాగాధిపతులు సాయి లక్ష్మి ప్రసన్న, డాక్టర్ శ్రీవిద్య, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జయపాల్, సీనియర్ అధ్యాపకులు శివారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న మాజీ టీడీపీ ఎమ్మెల్సీ

తిరుమల, మేజర్ న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని మాజీ టీడీపీ ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం నైవేద్య విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ టీడీపీకి మెజారిటీ ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు రావాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రార్థించానన్నారు. పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేసినట్లుగా వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాలలో రికార్డ్ అయిందన్నారు. ఈ ఘటన చూస్తుంటే ముందే పథకం రచించినట్లు దొంగ పోలీస్ ఆట ఆడినట్లు ఉందని తెలిపారు. పిన్నెల్లి పీఏ, గన్ మెన్., కార్లు అన్నీ దొరికాయి. కానీ ఆయన మాత్రం దొరకదన్నారు. మూడు రోజుల పాటు పోలీసులు వెతుకుతున్నాం అంటూ కాలాయపన చేశారన్నారు.ఇప్పుడు కోర్టు వద్ద నుంచి తనని అరెస్ట్ చేయొద్దని ఆర్డర్ తెచ్చుకున్నాడని తెలిపారు.నిజమైన ప్రజాస్వామ్య ద్రోహి పిన్నెల్లి రామకృష్ణ రెడ్డిని విమర్శించారు.ఎలక్షన్ కమిషన్ దృష్టిలో ఈవీఎం ధ్వంసం చేయడం చాలా సీరియస్ అంశంగా ఉంటుందని ఈ విషయాని గుర్తించకుండా కోర్టు ఎలా స్టే విధించిందో తెలియడం లేదన్నారు. స్వతంత్ర భారత్ లో ఇలాంటి తీర్పు రావడం ఇదే ప్రథమమని స్పష్టం చేశారు. ఇలాంటి తీర్పు ప్రజా స్వామ్యంపై నమ్మకం పోయేలా ఇలాంటి తీర్పు ఇవ్వడం సూచనీయమన్నారు. రామకృష్ణ రెడ్డికి ఇచ్చిన తీర్పును కోర్టు వెనక్కు తీసుకొని ప్రజాస్వామ్యని కాపాడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు

ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణనకు పక్కా ఏర్పాట్లు చేయాలి

- క్షణం ఆలస్యం అయిన అనుమతి లేదు
- జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ఉప విద్యాశాఖ అధికారులు నియామకం కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈనెల 25న పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత శాఖలు సమన్వయంతో పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని డి ఆర్ ఓ బి. పుల్లయ్య అన్నారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణకు సంబంధించి శుక్రవారం వివిధ శాఖల అధికారులతో డిఆర్ఓ తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం ఈ నెల 25న జిల్లా వ్యాప్తంగా మూడు కేంద్రాలలో ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షలను నిర్వహించనున్నారని, ఈ పరీక్షలకు 730 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. చిత్తూరులోని సీతమ్స్ కళాశాల లో 150 మంది, పూతలపట్టులోని వేము ఇంజనీరింగ్ కళాశాలలో 330 మంది, పలమనేరు లోని మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో 250 మంది అభ్యర్థులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాయనున్నారని అన్నారు. పరీక్షా సమయం ఉ. 9 నుంచి 11. 30 లు అని, ఉ.7.00 గం. ల నుండి ఉ.8.30 గం.ల మధ్య మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, క్షణం ఆలశ్యం అయినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరన్నారు. పరీక్షా రాసే వారిలో దివ్యాంగులు ఉన్నట్లయితే తనకంటే తక్కువ విద్యార్హత ఉన్న వారిని సహాకులుగా తమ వెంట తీసుకు రావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థుల రవాణా సదుపాయం కోసం ఆర్టీసీ వారు తగు ఏర్పాట్లు చేయాలని, ఆబ్జెక్టివ్ తరహాలో కంప్యూటర్ల మీద పరీక్ష ఉన్నందున ఎట్టి పరిస్థితులలోనూ నిరంతర విద్యుత్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ వారు ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీస్ శాఖ వారు తగిన బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైలు ఫోన్ లు, డిజిటల్ వాచ్ లు వంటి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరని, హాల్ టికెట్, గుర్తింపు కార్డు, వాటర్ బాటిల్ ను మాత్రమే అనుమతిస్తారన్నారు. అభ్యర్థుల మొబైలు ఫోన్ లను డిపాజిట్ చేసుకోవడానికి పరీక్షా కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండేలా రెవెన్యూ, పోలీస్ అధికారులు చూడాలన్నారు. ఈ సమావేశానికి ఆర్టీసీ అధికారి కేశవమూర్తి, ట్రాన్స్కో అధికారి కేశవులు, డాక్టర్ శిరీష, సిఐ కుళ్లాయప్ప, ఎస్ ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, సి సెక్షన్ సూపర్ ఇండెంట్ గుణశేఖర్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ అంజనా తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య

కుమారస్వామి తిప్ప విఘ్నేశ్వరుడు మండపం పనులు పరిశీలన

- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం విజ్ఞానగిరి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కింద భాగంలో 10 లక్షలతో విఘ్నేశ్వరుడు నూతన మండపాన్ని పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానముకు అనుబంధ దేవాలయాలైన విజ్ఞానగిరి పై వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కింద విఘ్నేషుడు మండపం శిథిలావస్థకు చేరుకోగా దానిని పున నిర్మాణముకు పాలక మండలి సమావేశంలో పది లక్షలతో నూతన మండపానికి ఆమోదాన్ని తీసుకొచ్చామని తెలియజేశారు. అదేవిధంగా సుబ్రమణ్య స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా విఘ్నేశ్వరుడు మంటపం వద్ద శ్రీ వల్లి దేవ సుబ్రహ్మణ్య స్వామివారి కళ్యాణోత్సవం తెలియజేశారు. రాబోయే వల్లి దేవ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు లోపల పూర్తి చేస్తామన్నారు. ఈసారి కళ్యాణం పాల్గొనే భక్తులకు అధిక సంఖ్యలో కూర్చుని విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆవుల శ్రీనివాసులు, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు కంట ఉదయ్ కుమార్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు డిఇ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో కార్డెన్ సెర్చ్

తిరుమల, మేజర్‌న్యూస్: ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా ఎస్పీ హర్ష వర్ధన్ రాజు నేతృత్వంలో తిరుపతి జిల్లాలో ప్రశాంత పోలింగ్ నిర్వహణకు పోలీస్ లు శుక్రవారం వేకువ జామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2 టౌన్ సి ఐ సత్యనారాయణ పర్యవేక్షణలో పోలీసులు ఇంటింటి తనిఖీ చేశారు.కౌంటింగ్ రోజు ఎవరూ అల్లర్లుకు పాల్పడకూడదని, ప్రశాంత వాతావరణం నెలకోల్పడానికి ప్రజలు సహకరించాలని సి ఐ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

కుష్టివ్యాధిపై అవగాహన

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాపనాయుడు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% వైద్యాధికారి డాక్టర్ నాగరాజా ఆధ్వర్యంలో రావిల్లవారి కండ్రిగ గ్రామం నందు కుష్ఠ వ్యాధి, క్షయ, వడదెబ్బ తదితర విషయాలు పై ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ ప్రసంగిస్తు శరీరంపై స్పర్శ లేని మచ్చలు, పొడలు లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు, బొడిపలు నొప్పి లేని పుండ్లు చెవి తమ్మెలు మందంగా మారి ఉండడం ముఖంపై నూనె రాసి నట్లు జిడ్డుగా ఉండడం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే కుష్ఠ వ్యాధి లక్షణాలు గా అనుమానించాలని వ్యాధి నిర్ధారణ కొరకు దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందు వలన ఉదయం 10 గం నుండి సాయంత్రం 4 గం ల వరకు బయట ఎండకు తిరగరాదని ఒక వేళ తిరగ వలసి వస్తే టోపీ గొడుగు తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీరు, మజ్జిగ, నిమ్మ రసం, ఓఆర్ఎస్ వంటి ద్రవాలు అధికంగా తీసుకోవాలని ఈ కాలంలో దొరికే పుచ్చ కాయ, దోస కాయ వంటి పండ్లు మెండుగా తీసుకోవాలని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. పిహెచ్సి హెల్త్ సూపర్వైసర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, దగ్గినపుడు గళ్ళలో రక్తం పడడం, ఛాతి నొప్పి మొదలైన లక్షణాలు క్షయ వ్యాధి లక్షణాలుగా భావించాలని గళ్ళ పరీక్ష ద్వారా క్షయ వ్యాధి నిర్ధారించబడుతుంది అని తెలిపారు. డాట్స్ చికిత్సతో క్షయ వ్యాధి నయమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో రోహిత ప్రియ సిహెచ్ఓ ఎమ్మెల్ హెచ్పి సచివాలయం ఏఎన్ఎమ్ ధనలక్ష్మి ఆశ కార్యకర్తలు సుమతి, శాంతమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

నడింపల్లిలో తగ్గుముఖం పడుతున్న అతిసార

శాంతిపురం మేజర్‌న్యూస్: నడింపల్లి గ్రామంలో అతిసారం లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా రాళ్ళబూదుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో నడింపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి జిల్లా అధికారులు శాంతిపురం మండల అధికారులు వ్యాధి లక్షణాలతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య శిబిరంలో చికిత్సను అందిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఈ గ్రామంలో అతిసార లక్షణాల వల్ల పలువురు కి జిల్లా వైద్య సిబ్బంది శుక్రవారం సందర్శించి నడింపల్లి గ్రామానికి చేరుకుని అక్కడ పరిస్థితి పరిశీలించి వారి యొక్క కుటుంబాలతో మాట్లాడి అతిసారం లక్షణాల లేక ఏదైనా ఇతర ఆరోగ్య కారణాల వల్ల బాధపడుతున్నారా అని వారి కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు వారి యొక్క ఆరోగ్య స్థితికి సంబంధించిన రిపోర్టులను పరిశీలించి తెలుసుకున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పై పలు సలహాలు సూచనలు చేశారు. గ్రామంలో ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అదుపులోనే ఉందని ఇంకా కొన్ని రోజులు వైద్య శిబిరాన్ని ఇక్కడే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాధికి గల కారణాలను పరిశీలిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఎంటోమొలజిస్ట్ డాక్టర్ వాణి, డి ఎస్ ఓ అనిల్, డాక్టర్ శివకుమారి, డాక్టర్ ఉషా రాణి, సి హెచ్ ఓ జయంతి, ఎంపి హెచ్ఓ మోహన్ శెట్టి ఎల్వి రమణ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఈవో పిఆర్‌డి రవి నాయక్ పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం సర్పంచ్ బాలు పాల్గొన్నారు.

మోడల్ కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు

- కౌంటింగ్ ప్రక్రియపై హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ చాలా ఉపయోగం
- నియోజక వర్గ కౌంటింగ్ సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకుని పూర్తి అవగాహన పెంచుకోవాలి
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి రెవెన్యూ మేజర్ న్యూస్: మోడల్ కౌంటింగ్ కేంద్రం ఏర్పాటుతో కౌంటింగ్ ప్రక్రియపై హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ చాలా ఉపయోగకరం అని, నియోజక వర్గ కౌంటింగ్ సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పూర్తి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ నందు ఏర్పాటు చేస్తున్న మోడల్ కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి మాట్లాడుతూ మే 4న నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియ చేపట్టుటకు చేసే ఏర్పాట్లు ప్రతిబింబించేలా ఈ కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం కౌంటింగ్ తదితర ఏర్పాటుతో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ నియోజక వర్గాల కౌంటింగ్ సిబ్బందికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గ కౌంటింగ్ కు వేరుగా టేబుల్ లు, కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు సీటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్, మెష్, రౌండ్ వైజ్ నోటింగ్ చార్ట్ తదితరాలు ఏర్పాటుతో మోడల్ కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని, ఈ సౌకర్యాన్ని నియోజక వర్గ కౌంటింగ్ విధుల అధికారులు, సిబ్బంది వినియోగించుకుని హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ పొందాలని కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తదితరులు ఉన్నారు.

ముస్లింల రిజర్వేషన్ల రద్దును స్వాగతిస్తున్నాం

భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ పీకే గోపి ఆచారి

కోట, మేజర్‌న్యూస్: ముస్లింల రిజర్వేషన్ల రద్దును కలకత్తా ప్రధాన న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ పీకే గోపి ఆచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోటలో ఆయన మాట్లాడుతూ కోల్కత్తా ప్రధాన న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును అంగీకరించబోమని.. అమలు చేయబోమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ ప్రకటన చేయడం భారతీయ న్యాయస్థానాలపై వారికున్న గౌరవాన్ని అహంకారాన్ని తెలియజేస్తున్నాయన్నారు. కేవలం బీసీ రిజర్వేషన్లను గండి కొడుతూ ముస్లింలకు ఇస్తూ బీసీ అభివృద్ధిని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. మమతా బెనర్జీ పెద్ద ఎత్తున ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్లు ఇచ్చి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అయితే ఈరోజు కలకత్తా న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మమతా బెనర్జీకి మరియు కాంగ్రెస్ పార్టీకి చంపపెట్టు లాంటిదనారు. ముస్లింలకు ఐదు లక్షల ఓబిసి సర్టిఫికెట్లను మమతా బెనర్జీ ఇచ్చిందన్నారు. పేదరిక నిర్మూలన ఆధారంగా చేయవలసిన రిజర్వేషన్ నిర్ణయాలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలకు అన్యాయం చేసే విధంగా ముస్లిం రిజర్వేషన్లను ముస్లింలకు ఇవ్వడాన్ని కలకత్తా ప్రధాన న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మమత కి చంపపెట్టు లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో పాట పట్టణ బిజెపి అధ్యక్షుడు రమేష్ బాబు, ఓ బి సి మోర్చా మండల సెక్రెటరీ పోసిన వెంకయ్య, నీకేష్ పరశు రాం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ కు ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ

గూడూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. గూడూరు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుందని, నేరచరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక దృష్టిసారించామని చెప్పారు. బాణసంచా కాల్చడం, విజయోత్సవ ర్యాలీలపై నిషేధం వుంటుందని ఎవరైనా తోకజాడిస్తే చర్యలు తప్పవంటూ డీఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ జరిగిన రోజున చిల్లకూరులో అల్లర్లకు కారణమైన వారిని గుర్తించి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఈ సందర్భంగా గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు.

వైకాపా నాయకుల అరాచకాలకు నిదర్శనమే ఈ దాడులు

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి

శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటవిక ప్రజాస్వామ్యం కొనసాగుతున్నది అని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఒక్క అవకాశం అడిగి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి విధ్వంశకర ఆటవిక ప్రజాస్వామ్య విధానాలతో పరిపాలన చేస్తూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో పోలింగ్ రోజు, పోలింగ్ తర్వాత వైసిపి ఎమ్మెల్యేలు నాయకులు పక్కా ప్రణాళికతో ప్రజల పైన, తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తల పైన టిడిపికి ఓటేసిన వోటర్లపైనా మారణ ఆయుధాలతో దాడి చేయడం, ముందున్నడు లేని విధంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరం, అందుకు కొందరు పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం సహకరించడం చాలా దురదృష్టకరం. రాష్ట్రంలో ,దేశంలో ఎక్కడా జరిగనటువంటి హింసాత్మక సంఘటనలు మన రాష్ట్రంలో జరగడం చాలా శోచనీయం. రాష్ట్రంలో ఇప్పుడు ఒక అసాధారణ పరిస్థితి ఏర్పడింది .అదేంటంటే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఆర్వోలు వైసీపీ ఎమ్మెల్యేలు , ఎంపీ లు నాయకులు యొక్క ఒత్తిడిలకు బెదిరింపులకు గురై తాము విధులు నిర్వహించలేమని మెడికల్ లీవు మంజూరు చేయమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వినతులు చేయడం చాలా దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల చరిత్రలో మాచర్ల, తాడిపత్రి, చంద్రగిరి, నరసరావుపేట, తెనాలి, చాలా నియోజకవర్గాల్లో జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ యొక్క దర్యాప్తు నివేదికను బహిర్గతం చేయాలి అని డిమాండ్ చేయడం జరిగింది. అధికారుల యొక్క దర్యాప్తు లో 1530 మంది నిందితులను గుర్తిస్తే కేవలం 140 మందిని మాత్రమే అరెస్టు చేసి పోలీస్ యంత్రాంగం చేతులు దులుపుకున్నారు అని తీవ్రంగా విమర్శించడం జరిగింది. మాచర్ల నియోజకవర్గంలో ప్రజాస్వామ్యంను కాపాడవలసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఈవీఎం ప్యాడ్ ను ధ్వంసం చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి టిడిపి ఏజెంట్ ను తీవ్రంగా బెదిరించారు. ఒక మహిళను బెదిరించారు, ఆయన అనుచరులు దాడులు చేశారు. ఆయనను పోలీస్ యంత్రాంగం ఇప్పటికి అరెస్టు చేయకుండా ఉండ దం పోలీస్ అధికారులు వారు తప్పించుకునే విధంగా వారికి సహక రించడం అది తాడేపల్లి ప్యాలస్ జగన్మోహన్ రెడ్డి నుండి వచ్చిన ఆదే శాలుగా రోజు ప్రజలంతా భావిస్తున్నారు చాలా శోచనీయం, పోలీస్ యంత్రాంగానికి రాష్ట్ర ఎన్నికల సంఘంకు తలవంపు తెచ్చి పెట్టే విధంగా యుంది. వెంటనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెంటనే జోక్యం చేసుకొని పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసి, అతనికి సహకరిస్తున్న, ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలి. రామకృష్ణారెడ్డిని ఎన్నికలలో కొనసాగడానికి అన్హరుడు ప్రకటించాలని, ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో భవిష్యత్ తరాల వారి కోసం అన్ని వర్గాల ప్రజలు యువత అధికారులు పెద్ద ఎత్తున 13న జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి అభ్యర్థులను బలపరుస్తూ చంద్రబాబు నాయుడు అవసరం రాష్ట్రానికి గుర్తించి పెద్ద ఎత్తున పోలింగ్ లో ప్రజలు పాల్గొని ఈ ఒక వైసీపీ ప్రభుత్వాన్ని సైకో పరిపాలన్ని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలియపరుస్తూ ఇటువంటి వైసీపీ ప్రభుత్వాన్ని సమాధి కట్టడం రేపు రాబోవు నాలుగో తారీఖు కౌంటింగ్ లో 140 సీట్లు పైచిలుకు ఉమ్మడి కూటమికి వచ్చి రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థల్ని కాపాడే బాధ్యత చంద్రబాబు నాయుడు గారు తీసుకుంటారని అని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డితో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్య నిర్వాహ కార్యదర్శి. తెలుగుదేశం పార్టీ నాయకులు బడుగు మునిరాజు యాదవ్ తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ మండల పార్టీ సీనియర్ నాయకులు కేసినేని సుబ్రహ్మణ్యం చెల్లూరు సర్పంచ్ జనార్ధన్ మండల పార్టీ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పోలీస్ మాక్ డ్రిల్

- లా అండ్ ఆర్డర్ ఎస్పీ కులశేఖర్

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలలా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ కులశేఖర్. డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ మాక్‌డ్రిల్ నిర్వహించారు, శ్రీకాళహస్తి ప్రాంతంలో అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు గుమ్మి కూడిన ప్రజలను ఏ విధంగా ఆ ప్రాంతం నుంచి చదరగొట్టాలో మార్క్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు, జూన్ 4వ తేదీ నిర్వహించే ఓట్లు లెక్కింపు పరిసర ప్రాంతాలలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు రాష్ట్ర మొత్తంపై నిర్వహించే మాక్ డ్రిల్ శ్రీకాళహస్తి డివిజన్ ప్రాంతంలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్లు డిఎస్పి ఉమామహేశ్వరరావు, లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ కులశేఖర్ తెలియజేశారు శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిఎస్పి కులశేఖర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తిరుపతి జిల్లా పోలీసులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని ఇటీవల శ్రీకాళహస్తిలో ఎన్నికల సమయంలో కొన్నిచోట్ల అవాంఛనీయ సంఘటనలు జరిగిన దృష్ట్యా రాబోయే జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం జరిగినదని, జూన్ 4వ తేదీన ఓటింగ్ ప్రక్రియ నిర్వహించేటప్పుడు, నిర్వహించిన అనంతరం, జిల్లా పరిసర ప్రాంతాలలో ఎక్కడ ఆకతాయిలు ఎక్కడైనా అసంఘటిత చర్యలకు పాల్పడితే వారిని ఏ విధంగా చదరగొడతారు, నేడు ద్వారా ప్రజలకు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించామన్నారు, శ్రీకాళహస్తి డివిజన్ లో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అక్కడక్కడ పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిఘా నేత్రం ఏర్పాటు చేశామని, ఇందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అందులో పోలీసు పికెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ మొబైల్ పార్టీలు, క్యూ.ఆర్.టి టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని. డివిజన్ వ్యాప్తంగా ట్రబుల్ మాంగర్లు, సంఘ విద్రోహ శక్తులను గుర్తించి, వారిపై ప్రత్యేకత నిఘా ఏర్పాటు చేయడమే కాకుండా వారి ప్రతి కదలికను గమనిస్తు వారిని పట్టుకునే విధంగా ఇప్పటికే కార్యాచరణ పూర్తి చేసామన్నారు అందుకని నేను శ్రీకాళహస్తి డివిజన్ ప్రాంతంలో ప్రతి ఇంటింటా పరిశీలిస్తున్నామని ఎవరైనా అనుమాత వ్యక్తులు తారసాపడితే వాడి వెంటే కస్టడీలో తీసుకుంటామని తెలియజేశారు, తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ రోజున విజయోత్సవ ర్యాలీలు సభలు సమావేశాలకు అనుమతి నిషిద్ధం చేసామని, కౌంటింగ్ రోజు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లకు పాల్పడితేఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే కౌంటింగ్ కు ముందుగానీ, కౌంటింగ్ తర్వాత గానీ సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిషేధించడమైనవి, నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. చట్ట ప్రచారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కావున ప్రజలు, అన్ని పార్టీల నాయకులు పోలీసు వారికి సహకరించి ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా ముగించుటకు సహకరించవలెనని అందర్నీ అభ్యర్థించారు, ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు

గూడూరు, మేజర్‌న్యూస్: సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రోహిణికి సింహపురిరెడ్డి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సభ్యులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్డి సంఘం, రోటరీ క్లబ్, ఇన్నర్ విల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి మరియు అనేక సేవా సంస్థల ద్వారా డాక్టర్ రోహిణి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సనత్ కుమార్ రెడ్డి ధనుంజయ రెడ్డి, ప్రజేంద్రరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రాఘవరెడ్డి, సిద్ధారెడ్డి,మండి శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, కిషోర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రమణయ్యకు జన సైనికులు అంత్యక్రియలు

గూడూరు రూరల్, మేజర్ న్యూస్: అనాథ మృతదేహానికి అంత్యక్రియలునిర్వహించి మానవత్వం చాటుకున్న మెగాబ్రదర్స్ సేవాసమితిసభ్యులు. గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో రమణయ్య (85)అనే వృద్ధుడు అనారోగ్యానికి గురై శుక్రవారం ఉదయం మృతి చెందారు. అతనికి సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు కళ్యాణి, మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు , జన సైనికులకు విషయాన్ని తెలిపారు. దీంతో మెగాబ్రదర్స్ సేవాసమితి సభ్యులు, జనసైనికులు ఓంకార్, మోహన్, విజయ్, సనత్, వెంకటేష్, సుబ్బయ్యలు వృద్ధాశ్రమంకు చేరుకొని రమణయ్య మృతదేహాన్ని హిందూ సాంప్రదాయం ప్రకారం సాదుపేట సెంటర్లో ఉన్న స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. వీరి సేవానిరతిని పలువురు అభినందించారు.

అరుంధతి వాడలో కార్బన్ చర్చ్

గూడూరు రూరల్ మేజర్‌న్యూస్: గూడూరులోని అరుందతీయవాడతోపాటు పలుచోట్ల గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ దాడులలో ద్విచక్ర వాహనదారులకు పత్రాలు లేని స్కూటర్లను స్వాధీనపరు చుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ దృశ్య నూతన వ్యక్తులు గూడూరులో పలుచోట్ల అల్లర్లను సృష్టించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారని ఇందులో భాగంగానే ఈ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు .గూడురు రూరల్, వన్‌టౌన్, టూటౌన్ సిఐలు, ఎస్సైలు ఇతర పోలీస్ సిబ్బంది. పాల్గొన్నారు.

ఢిల్లీ ప్రమాదంలో చౌడేపల్లి యువకుడు మృతి

చౌడేపల్లి, మేజర్ న్యూస్: దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చౌడేపల్లి యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. చౌడేపల్లి హైస్కూల్ వీధికి చెందిన పగడాల రవి భవానీల తనయుడు హర్షల్ 22 ఢిల్లీలో ఎంబీఏ విద్యనభ్యసిస్తున్నాడు. కోర్సు పూర్తయిన సందర్భంగా మరో నాలుగు రోజుల్లో ఇంటికి తిరిగి రానున్నాడు ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హర్షల్ గాయపడి ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న అతను శుక్రవారం ఉదయం మృతి చెందాడు చేతికిందిన ఒక్క గాన ఒక కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు తీవ్రంగా రోదించారు అతని అవయవాలు దానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. చౌడేపల్లిలో విషాద చాయలు అములుకున్నాయి. మృతదేహం కోసం బంధువులు ఎదురు చూస్తున్నారు.

ఎన్నికల ఫలితాలు తర్వాత అల్లర్లు సృష్టిస్తే సృష్టిస్తే కఠిన చర్యలు

కల్లూరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని త్వరలో శాసనసభ ఎన్నికల్లో జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని కల్లూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికల ఫలితాలు తర్వాత బాణసంచా కాల్చడం కానీ, ర్యాలీలు గాని, ఊరేగింపులుగాని అనుమతి లేకున్నా నిర్వహించరాదని హెచ్చరించారు. మండలంలో ఇప్పటికే ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకొని బైండోవర్ కేసులులో ముద్దాయిలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. శాంతి భద్రతలకు అంతరాయం కల్పిస్తే వారి పైన కంటిని చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఎన్నికల నియమావళి పాటించాలి: డిఎస్పీ శ్రీనివాసరెడ్డి

నాయుడుపేట మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందువల్ల సూళ్లూరుపేట నియోజకవర్గ పౌరులందరూ విధిగా ఎన్నికల నియమాల్ని పాటించాలని నాయుడుపేట డిఎస్పి శ్రీనివాసరెడ్డి కోరారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో 13వ తేదీన నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా పూర్తయ్యాయని ఇందుకు సహకరించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, శాంతియుతంగా అత్యధిక శాతం ఓటింగ్ నమోదు అయ్యేవిధంగా పాల్గొన్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4వ తేదీన నిర్వహించు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు ను ఇదేవిధంగా శాంతియుతంగా నిర్వహించడానికి తిరుపతి జిల్లా ఎస్పీ సూచనల మేరకు సూళ్లూరుపేట నియోజకవర్గంలో సూళ్లూరుపేట నాయుడుపేట పట్టణాలలో మరియు పరిసర గ్రామాలలో 17 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎన్నికల కౌంటింగ్ జరిగే నాటికి పోలీస్ టికెట్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందువల్ల జనాభా గుమిగుడే ప్రాంతాలలో, అల్లలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో మొబైల్ టీములను ఏర్పాటు చేసి ఉన్నామని తెలిపారు. నాయుడుపేట డిఎస్పి నైన తనతో పాటు ముగ్గురు సీఐలు 7 మంది ఎస్ఐఎల్ తో స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బందితో కలిసి శాంతియుత కౌంటింగ్ జరిగేందుకు కృషి చేస్తామని డిఎస్పి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కౌంటింగ్ అనంతరం రాజకీయ పార్టీలు విజయోత్సవ ర్యాలీలు టపాకాయలు పేల్చడం బ్యాండ్ మేళాలతో ఊరేగింపులు నిర్వహించడం వంటి కార్యక్రమాలపై నిషేధం విధించి ఉన్నందువల్ల ప్రజలు కార్యకర్తలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట డిఎస్పి శ్రీనివాసరెడ్డి తో పాటు నాయుడుపేట అర్బన్ సిఐ శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : డిఎస్పీ

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నారు. స్థానిక డిఎస్పీ బి ఉమా మహేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన సాధారణ ఎన్నికలలో కొన్నిచోట్ల అవాంఛనీయ సంఘటనలు జరిగిన దృష్ట్యా రాబోయే జూన్ 4వ తేదీ కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు ఇందులో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి అందులో పోలీసు పికెట్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ మొబైల్ పార్టీలు, క్యూ.ఆర్.టి టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా ట్రబుల్ మాంగర్లు, సంఘ విద్రోహ శక్తులను గుర్తించి, వారిపై ప్రత్యేకత నిఘా ఏర్పాటు చేయడమే కాకుండా వారి ప్రతి కదలికను గమనిస్తుంటామన్నారు.

అలాగే కౌంటింగ్ రోజు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లకు పాల్పడితే అట్టి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే కౌంటింగ్‌కు ముందుగానీ, కౌంటింగ్ తర్వాత గానీ సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిషేధించడమైనవి. పై నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని, ప్రజలు, అన్ని పార్టీల నాయకులు పోలీసు వారికి సహకరించి ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా ముగించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇన్నోవేషన్ అవసరం

- సీతమ్స్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటా చలపతి

చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్: నగరం లోని స్థానిక సీతమ్స్ కలశాల యందు ఇంజనీరింగ్, సైన్స్ విభాగాలలో పురోగతి ఆవిష్కరణలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి ప్రొసెసర్, మామిళ్ల రవిశంకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతలో పురోగతి ఇంజనీరింగ్ ప్రాజెక్ట సామర్థ్యాన్ని ప్రభావాన్ని పెంచే ఆవిష్కరణలకు దారి తీస్తుందని, ఇంజనీరింగ్‌కు ఇన్నోవేషన్ ముఖ్యం ఎందుకంటే ఇది పురోగతిని నడిపిస్తుంది కనుక ఇంజనీర్లు సంక్లిష్ట సమస్యలకు కొత్త పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది కనుక ప్రతి విద్యార్థి ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే వినూత్న సాంకేతికతలను నేర్చుకోవాలని ఇంజనీరింగ్ విద్యార్థులకు వివరించారు. అనంతరం డాక్టర్ వాదీ నబీపూర్ అప్రూజీ, స్విస్టర్న్ మాట్లాడుతూ శక్తి వనరులు, సౌర శక్తి యొక్క పాముఖ్యత, గీన్హౌస్ వాయు ఉదారాలను తగ్గించడంలో వాతావరణ మార్పులను తగ్గించడంలో పాత్ర, ఇంధన వనరులలో కొత్త ఆవిష్కరణలు, పునరుత్పాదక శక్తిని ఉత్పత్తి చేయడానికి తక్కువ ఖర్చుతో కూడిన ఆర్థిక పద్ధతులు అనే అంశం పై విద్యార్థులకు వివరించారు. తదనంతరం సీతమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్, ఎస్. వెంకట చలపతి మాట్లాడుతూ విద్యార్థులు వారి జ్ఞానాన్ని భవిష్యత్తులో మెరుగుపరచుకోవడానికి ఇటువంటి సమావేశాల యొక్క ఉత్తమ వినియోగం, వారి జీవితంలో విజయాన్ని ఆశయాన్ని ఎలా చేరుకోవాలి అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కన్వీనర్ అకడమిక్ డీస్ డాక్టర్. ఎం. శరవణన్, ప్రోగ్రామ్ తో కన్వీనర్లు డా. హెచ్, ఉమా మహేశ్వరి, డా. కె.గోపి అధ్యాపకులు, బి.టెక్ ఇంజినీరింగ్ ఎం బి ఎ, ఎం సి ఎ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు చైర్మన్ కె. రంగనాదం , మెసేజింగ్ ట్రస్ట్ డి ఎ. కల్పజ, సెక్రటరీ డికె బద్రి నారాయణ అభినందించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి

భూకబ్జాలపై విచారణ చేపట్టండి

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: యానాది కులంలో పుట్టని రాష్ట్ర యానాది సంఘం అధ్యక్షులు చందమామల కోటయ్య యానాదుల పేరుతో విచ్చలవిడిగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, చందమామల కోటపై సమగ్ర స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గు తేల్చాలని శ్రీకాళహస్తి పట్టణం దళిత నేత రమేష్ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాదుల పేరుతో చిత్తూరు జిల్లాలోని నలుమూలలులో ఉన్న యానాదులు కొంత మందిని ఆధార్ కార్డులో అడ్రస్ మార్చి శ్రీకాళహస్తిలో ఉన్నట్టు సృష్టిస్తున్నారని రమేష్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఇంటి స్థలాలు లేవంటూ ప్రభుత్వం భూములను ఓ ప్రజా ప్రతినిధి అండతో ఆక్రమిస్తున్నారని రమేష్ తెలిపారు. దీంతో చందమామల కోటయ్య అక్రమాలకు అంతులేకుండా పోయిందని, అదేని అంటే ఏం గిరిజనులు సభ్య సమాజంలో జీవించే హక్కు లేదా? అంటూ కొత్తపల్లవి అందుకుంటున్నాడని వాపోయారు. ఇప్పటికే ఎన్నో ఇంటి స్థలాలను ఆక్రమించి, విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ఆరోపించారు. చందమామల కోటయ్య భూ ఆక్రమణకు అడ్డుగడ్డ వేసే నాధుడే లేదని, అదేమని అంటే గిరిజనులకు సమాజంలో బ్రతికే అవకాశం లేదా అంటూ ప్రశ్న ఇస్తున్నాడని తెలిపారు. ఇలా భూకబ్జాలకు పాల్పడి లక్షల రూపాయలను వెనకేసుకున్నాడని ఆరోపించారు. అందువల్ల జిల్లా అధికార యంత్రాంగం చందమామల కోట య్యపై, ఆయన కుల దృవీకరణ పత్రంపై, కోటయ్య చేసిన భూకబ్జాలపై సమగ్ర స్థాయిలో విచారణ చేపట్టాలని రమేష్ కోరారు.

ధర్మరాజు ఆలయంలో కీచక వద

కార్వేటి నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని కత్తెరపల్లి పంచాయతీలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో మహాభారత ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద హరికథ కీచకవాద, విరాటపర్యం ఉభయ దారులు గుణశేఖర్ వర్మ భానురేఖ (కత్తెరపల్లి) రాత్రి నాటకం కీచక వధ ఉభయ దారులు, నరహరి రెడ్డి సరస్వతమ (కత్తెరపల్లి) నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను కన్న ఏర్పాటు చేశారు. అలాగే ఆలయంలో శుక్రవారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం, మేజర్ న్యూస్: డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బాటిల్లో పెట్రోలు నింపరాదు

వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోలు నింపరాదని మండల ఈవోపీఆర్డీ పురుషోత్తం తెలిపారు. శుక్రవారం వెదురుకుప్పంలో ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోల్ నింపడం ద్వారా కలిగే అనర్థాలు గురించి ఆయన వివరించారు. అనంతరం పెట్రోల్ బంకు యజమానులకు ప్లాస్టిక్ బాటిల్ లో పెట్రోల్ నింపరాదని నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో సాంబశివారెడ్డి, వెదురుకుప్పం డిడిఓ వెంకటేష్, పచ్చికాపలం డిడి ఓ మోహన్ కుమార్ సంత బైలు కార్యదర్శి నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్రోలు నింపరాదని నోటీసులు ఇస్తున్న ఈవోపీఆర్డీ

బీజేపీలో చేరిన స్వీట్స్ స్టాల్ మురళీ

వరదయ్యపాలెం, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ సత్యవేడు అసెంబ్లీ ఎన్నికల సమీక్షా సమావేశం నాగలాపురంలో నిర్వహించారు. వరదయ్యపాలెం మండలానికి చెందిన శరవణ స్వీట్స్ అండ్ బేకరీస్ యజమాని ఆర్ మురళి బీజేపీలో చేరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి చంద్రప్ప,రాష్ట్ర కార్యద ర్శి అండ్ సత్యవేడు అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ముని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పార్టీలో చేరడం పట్ల బీజేపీ శ్రేణులు హర్షం ప్రకటించి, మురళీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలానికి చెందిన మండల అధ్యక్షులు వేలూరు పురుషోత్తం రాష్ట్ర ఓబిసి మోర్చా ఆఫీస్ బేరర్ సిదలయ్య,మండల ప్రధాన కార్యదర్శి వి.సూర్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు బి ప్రసాద్,బి సుబ్రహ్మణ్యం,మండల యువ మోర్చా అధ్యక్షుడు బి మధుసూదన్, మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సి సూర్య,సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

28న శ్రీ శ్రీ శ్రీ గొల్ల గంగమ్మ జాతర సంబరాలు

తిరుపతి/పాకాల రూరల్, మేజర్ న్యూస్: పాకాల స్థానిక రైల్వే కాలని (60యూనిట్) నందు భక్తుల కోరికలను తీర్చే అమ్మ గా కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ గొల్ల గంగమ్మ తల్లి జాతర ను ప్రతి ఏడు తిరుపతి జాతర ముగిసిన తరువాత ఈ నెల 28 స్థానిక రైల్వే 60 యూనిట్ యూత్ ఆధ్వర్యంలో జాతర నిర్వహించబడును. ఈ జాతరలో బాగంగా ఉదయం నుంచి రైల్వే కాలనీ వీధులలో విచిత్ర వేషధారణలతో ఊరేగింపు గా తిరిగి అమ్మవారికి అభిషేకం జరిపించి అనంతరం అంబలి వితరణ జరుగును. అనంతరం అమ్మ వారికి సాయంత్రం పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం జరిగిన తరువాత అన్నదానం జరుగును. కావున భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరన 60 యూనిట్ రైల్వే కాలనీ వారు కోరారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

- వాకర్స్‌కు మజ్జిగ పంపిణీలో ఆరణి శ్రీనివాసులు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వ్యాయామం తప్పనిసరి అని, తద్వారా పలు రకాల వ్యాధులు నివారణ కలుగుతూ ఆరోగ్యవంతులుగా ఉంటూ జీవనాన్ని కొనసాగించాలని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రకాశం మున్సిపల్ పార్కులో ఆరణి శ్రీనివాసులు వాకర్స్ తో కలసి నడుస్తూ సంపూర్ణ ఆరోగ్యానికి నడకతో పాటు వ్యాయామం చేయాలన్నారు. ఈ సందర్భంగా పార్కులోనీ ప్రజలతో మమేకమవుతూ వాకర్స్ తో ఆప్యాయంగా మాట్లాడుతూ కలసి వాక్ చేశారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ నాయకులు జగన్నాథం ఏర్పాటుచేసిన మజ్జిగను వాకర్స్ కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా ఎదో ఒక వ్యాయమం ప్రజలు అలవార్చుకోవాలన్నారు. ఇంటి వద్ద వాకింగ్ సాధ్యం కాకపోతే యోగా, ధ్యానం అలవర్చుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలన్నారు. మారుతున్న కాలానికి జీవనశైలి మార్పులుతో సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను అధిగమించాలంటే ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామంతో పాటు యోగ, నడవడం వంటివి చేయాలన్నారు. వాకింగ్ తో ఫిట్ నెస్ తో పాటు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని చెప్పారు. వ్యాయామం నడక ద్వారా మానసిక ఉల్లాసం, కలుగుతుందని తద్వారా తామనుకున్నా పనిని సునాయాసంగా చేసే వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, నీలాద్రి రాయల్, బెల్లంకొండ సురేష్, బిజేపి నాయకులు నవీన్ కుమార్, వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోపి, యోగ ప్రభాకర్ స్వామి, యోగ చంద్రమౌళి, వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బయ్య, రఘు, రామారావు, లోకనాథం, చంద్రకాంత్, సుబ్రహ్మణ్యం, తేజశ్రీ, రోహిత్ బాబు సభ్యులు పాల్గొన్నారు.

మెగా హైడ్రాక్రేన్ కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలి

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: నాయుడుపేట- మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మెగా కంపెనీలో పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన హైడ్రాక్రేన్ ఆపరేటర్ సుభాష్ చంద్ర మహా పత్రి బుధవారం డ్యూటీలో ఉండగా తీవ్రమైన గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటనను దాచిపెట్టి మెగా కంపెనీ కార్మికుల హక్కులను కాలరాస్తోందని. అతని మృతిని దాచిపెట్టి లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి- రాధాకృష్ణలు తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎర్రని ఎండ, దుమ్ములో ధూళిలో వర్షంలో ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఒరిస్సా నుంచి వచ్చిన వలస కార్మికులను శ్రమను దోపిడీ చేస్తూ పనిలో సమయపాలన లేకుండా అదనపు పనిగంటలు వారి దగ్గర పనిచేస్తూ కనీస వేతనాలు ఇవ్వకుండా కనీస సౌకర్యాలు కల్పించకుండా ఈ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యం ఏర్పాటు చేయకుండా ప్రమాద బీమా సౌకర్యం కోసం కంపెనీ ఎలాంటి చర్యలు చేపట్టకుండా వలస కూలీల రక్షణ చర్యలు తీసుకోకుండా ఒడిస్సా కార్మికులందరూ దీర్ఘకాలిక శ్వాస కోశ సంబంధిత రోగాల బారిన పడుతున్న యాజమాన్యం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చాలా శోచనీయమని వారు అన్నారు. బుధవారం గుండె నొప్పితో విధులలో పని చేస్తూ మృతి చెందిన సుభాష్ చంద్ర మహా పత్రి హైడ్రా క్రేన్ ఆపరేటర్ కు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని అలాగే అతని మృతదేహాన్ని ఒడిస్సాకు తీసుకువెళ్లి అంత్యక్రియలు జరపడం కోసం మరో ఐదు లక్షల రూపాయల అంత్యక్రియల ఖర్చులకు చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తోందని లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళన కార్యక్రమం చేపడతామనికార్మికులకు అండగా నిలబడతామని వారు హెచ్చరించారు. అలాగే ఒడిస్సా నుంచి తీసుకువచ్చి పని చేస్తున్న కార్మికుల యోగ క్షేమాలను పూర్తిగా చూసుకోవాల్సిన భాధ్యత కంపెనీ నే చూసుకోవాల్సిన వారు ఉండడానికి మంచి వసతిని ఏర్పాటు చేయాలని పని గంటల్లో సమయపాలన పాటించాలని అలాగే ప్రతి నెల వారికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని మంచి పౌష్టిక ఆహారం అందించాలని మెరుగైన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దివ్యాంగ బాలికల హాస్టల్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

- విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏ.వై.శ్రీనివాస్

చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: విభిన్న ప్రతిభావంతుల బాలికల హాస్టల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏ.వై.శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలో, రెడ్డిగుంట, డీఎం అండ్‌హెచ్‌ఓ ఆఫీస్ ఎదురుగా వున్న విభిన్న ప్రతిభావంతుల బాలికల హాస్టల్‌లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని,1వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఆపై తరగతులు చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన బాలికలకు అందులో ప్రవేశాలు కల్పిస్తామని, హాస్టల్‌లో ప్రస్తుతం 30 ఖాళీలు ఉన్నాయని, ప్రవేశం పొందిన వారికి ఉచితంగా భోజనం, వసతి, కాస్మోటిక్ చార్జీలు, ఒక సంవత్సరానికి నాలుగు జతల యూనిఫాం, నోటు పుస్తకాలు, ఇతర సదుపాయాలు కల్పించ బడుతుందని, వసతి గృహంలో ప్రవేశం పొంద గోరే బాలికలు సదరం వైకల్య ధృవీకరణ పత్రం ప్రకారం 40 శాతం అంగవైకల్యం ధృవీకరణ పత్రం, టిసి, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, తదితర పత్రాలను జత చేసిన దరఖాస్తులను కలెక్టరేట్, అంబేద్కర్ భవన్‌లోని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయానికి అందజేయాలని సహాయ సంచాలకులు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థినులు నగరంలోని బాలికల వసతి గృహాన్ని నేరుగా సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9440990698 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

మేకలకు గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: మండలంలో ఉన్న1190 గొర్రెలకు,895 మేకలకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పశువులకు గొర్రెలకు మేకలకు జబ్బు చేస్తే వెంటనే పశువైద్య కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పోల్డ్ ఈవిఎం స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్: పోల్డ్ ఈవిఎంలు భద్రపరచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లను, కౌంటింగ్ ఏర్పాట్లను తిరుపతి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించి కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం ఉదయం సదరు స్ట్రాంగ్ రూంల భద్రత పరిశీలించి, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించిన 6 నియోజక వర్గాల కౌంటింగ్ కేంద్రాల తిరుపతి పార్లమెంటరీ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను, మెష్, బ్యారికేడింగ్ సీటింగ్ తదితర అంశాలపై డిఆర్ఓ తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు చాలా పక్కాగా ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పవర్ సప్లై నిరంతరంగా ఉండేలా జనరేటర్ తగు సామర్థ్యం ఉండేలా ఏర్పాటు ఉండాలని పలు సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాల కంట్రోల్‌రూం నందు ఈవిఎం లను పరిశీలించారు. సందర్శకుల రిజిష్టర్ నందు సంతకాలు చేశారు. వీరివెంట జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, అదనపు ఎస్పీ ఎ.ఆర్ శ్రీనివాసరావు, శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవి శంకర్ రెడ్డి, సత్యవేడు రిటర్నింగ్ అధికారి నరసింహులు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ పాల్గొన్నారు.

సమస్యాత్మక వార్డుల్లో పోలీస్ పికెటింగ్

రౌడీ షీటర్స్ పై ప్రత్యేక నిఘా
టపాసులు విక్రయం, వినియోగం నిషేధం
విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
డి.ఎస్.పి రవి మనోహరాచారి

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: జూన్ 4వ తేదీ ఓట్ల లెక్కింపు నేపథ్యంలో నగరంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమస్యాత్మక అవార్డుల్లో పోలీస్ ప్రికెటింగ్ ఏర్పాటు చేస్తున్నామని, అలాగే రౌడీ షీటర్స్‌పై ప్రత్యేక నిఘా పెంచుతున్నామని తిరుపతి డిఎస్పి రవి మనోహరాచారి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎస్‌వియు క్యాంపస్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో అనేక ఘర్షణ సంఘటనలకు దారి తీసిన నేపథ్యంలో ఓట్ల లెక్కింపు సందర్భంగా తిరుపతి నగరంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ఉండడంతో ఎన్నికల కోడ్ ఆరో తేదీ వరకు అమల్లో ఉంటుందన్నారు. కౌంటింగ్ సందర్భంగా విజయ అపజయాలు బహిర్గతం కానున్న నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి ఘర్షణలకు చోటు లేకుండా ప్రశాంత వాతావరణ కల్పించేందుకు ప్రతిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. టపాసులు విక్రయాలు గాని, కొనుగోలు గాని పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. గెలిచిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయోత్సవ ర్యాలీలు కూడా పూర్తిగా నిషేధిస్తున్నామని పేర్కొన్నారు. ర్యాలీలకు అనుమతి ఉండదని ఒకవేళ ఎవరైనా చేస్తే తప్పనిసరిగా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అలాగే జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు తిరుపతిలో బయట వ్యక్తులకు హోటల్లో లాడ్జీలలో రూమ్స్ ఇవ్వడాని కూడా నిషేధిస్తున్నామన్నారు. భక్తులకు తప్ప మిగిలినవారికి లాడ్జి ఓనర్స్, కళ్యాణ మండపాల యాజమాన్యాలు రూములు వంటి సదుపాయాలు కల్పించకూడదని హెచ్చరించారు. ఎన్నికలలో పోటీ చేసిన వ్యక్తులు శాంతి భద్రతలకు విగాతం కల్పించకుండా సహకరించాలని సూచించారు. జూన్ 4వ తేదీన కౌంటింగ్ సందర్భంగా అభ్యర్థులు ఎవరు కవ్వింపు చర్యలకు దిగిన కేసులు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్వీయూ క్యాంపస్ సీఐ మురళీమోహన్ రావు, ఎస్సై రామాంజనేయులు పాల్గొన్నారు.

ప్రజలను రక్షించే దేవత గంగమ్మ

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కష్టాల నుంచి ప్రజలను కాపాడే దేవత గంగమ్మ తల్లి అని, అమ్మవారి భక్తితో పూజించి మనం, మన కుటుంబాలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని సి.చంద్రమౌళి తెలియజేశారు. రాస్ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో శ్రీధనకోటి గంగమ్మ ఆలయంలో శుక్రవారం గంగజాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగ జాతర విశిష్టతను ఏడు రోజుల పాటు ఏడు అవతారాల వేషధారణల గురించి తెలియజేశారు. రాస్ డైరెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ సంఘాల నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. భక్తి తత్వాన్ని అలవర్చుకొని తద్వారా తమ కుటుంబాలను సైతం ఆధ్యాత్మిక మార్గంలో పయనింపజేస్తూ సుల సంతోషాలను జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళలతో వేదమంత్రాల నడుమ ఆహ్లాదకర వాతావరణంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా గంగమ్మ తల్లి జాతర పూజలు నిర్వహించారు. మహిళలు వివిధ వేషధారణలో హాజరై సందడి చేశారు. పొంగళ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి అమ్మవారిని భక్తితో కొలిచి మొక్కారు. తర్వాత హాజరైన మహిళలకు అమ్మవారి పసుపు, కుంకుమతో పాటు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రంగారెడ్డి, సభ్యులు నారాయణ, రాస్ సిబ్బంది నాగేశ్వర్, కరుణాకర్, ఈశ్వరి, సుజాత, తులసమ్మ, పొదుపు సంఘాల లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఊరుందూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి అమ్మవార్లకు అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ముందుగా దేవస్థానం తరుపున శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్లుకి ప్రత్యేక అభిషేకాలు ధూపదీప నైవేద్యాలు ప్రత్యేక అలంకరణ నిర్వహించి. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామికి అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుబంధ ఆలయాల అసిస్టెంట్ కమిషనర్ జి.మల్లికార్జున ప్రసాద్,ఉప ప్రధాన అర్చక దక్షిణామూర్తి అర్చకులు అనిల్ కుమార్ శర్మ చెన్నకేశవ స్వామి పూజారి శర్మగారు పురోహితులు అర్ధగిరి ఇతరులు పాల్గొన్నారు ఉభయ దారులు కాపి రెడ్డి అనిల్ రెడ్డి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి నాయుడుపేట, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, ఓజిలి. వెంకటగిరి నియోజకవర్గం నుండి బాలాయపల్లికి ఇంచార్జులు కావలెను. మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

ధర్మరాజు ఆలయంలో ఉత్తర గోగ్రహణం

కార్వేటి నగరం, మేజర్ న్యూస్: కార్వేటి నగరం మండలం కత్తిరపల్లి పంచాయతీలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో మహాభారతం ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద ఉత్తర గోగ్రహణం కార్యక్రమాన్ని హరికథ ద్వారా కత్తిర పల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు గోవిందరాజులు నిర్వహించారు, సాయంత్రం ఆలయం వద్ద ఉత్తర గోగ్రహ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయ దాతలుగా పురుషోత్తం యాదవ్, కేశవ కుప్పం పంచాయతీ మర్రి మానిండ్లు గ్రామానికి చెందిన దాము రాజు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

28 నుంచి డిగ్రీ ప్రథమ సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు

పుత్తూరు, మేజర్ న్యూస్: పుత్తూరు ఎస్సారెస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రథమ సంవత్సరం సెమిస్టర్ పరీక్షలు ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు జరుగుతాయని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నరసింహులు తెలిపారు. జూన్ 3, 4, తేదీలలో పరీక్షలు జరగవు అని విద్యార్థులు గమనించాలన్నారు. మరిన్ని వివరాలకు 9515401088, 7382929641 నంబర్లకు సంప్రదించాలన్నారు.

నేడు మండల సమావేశం

పుత్తూరు, మేజర్ న్యూస్ (పిచ్చాటూరు): పిచ్చాటూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరగనున్నది. గత కొంతకాలంగా పాలకుల మధ్య కొరవడిన సఖ్యత తో ఒక వర్గం ఎంపీటీసీలు గైర్ హాజరవుతున్నారు. మరో వర్గం కేవలం ముగ్గురు నలుగురితో కోరం సరిపోతుంది అంటూ సమావేశం జరిపిస్తున్నారు. సమస్యలపై ఎంపీటీసీలు నిరదీసింది లేదు, పరిష్కారం కోసం అధికారులు ప్రయత్నించిన పాపాన పోవడం లేదు. మరి ఇలా ప్రజాధనం వృధా చేయడం తో పాటు సమయం కూడా వృధా అవుతుందని పలువురు పబ్లిక్ గా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సమస్యలు ఇవి...

కలగా మిగిలిన 30 పడకల ఆసుపత్రి, రెప్పల పట్టునుండి పిచ్చాటూరు వరకు, పిచ్చాటూరు నుండి పెన్నలూరుపేట వరకు డబల్ రోడ్డు నిర్మాణం, వేలపాలా లేని (మండలం బస్) శ్రీరాంపురం బస్, నగరి - దాసు కుప్పం సర్వీస్ పునరుద్దించడం. 36 కోట్ల జై కా నిధులు పనులు ప్రారంభించడం, ఆగిపోయిన పర్యాటక పనులు పునరుద్దించడం, ముడి యుర్లో సబ్స్టేషన్ నిర్మాణం, అక్రమ ఇసుక, గ్రావెల్ రవాణా అడ్డుకోవడం, గ్రామాల్లో ఏదేచ్ఛగా మద్యం బెల్ట్ షాపులు, ప్రభుత్వ భూములు దురాక్రమనకు గురవుతున్న ఇంకా పలు సమస్యలు ఉన్నప్పటికీ వీటినైనా పరిష్కరించేందుకు ఈ మండల సర్వసభ్య సమావేశంలో చర్చించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

యమహా ఎఫ్. జెడ్. ఎస్ వెర్షన్ 4.ఓ వెర్షన్ టూ వీలర్ లు ఆవిష్కరణ

గూడూరు రూరల్ మేజర్ న్యూస్: గూడూరు పట్టణంలోని యమహా షోరూం నందు యమహా ఎఫ్ జెడ్ ఎస్ వెర్షన్ 4.ఓ సిరీస్ కలిగిన కొత్త వెర్షన్ టు వీలర్లను ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి మనసు కలిగిన యమహా సుబ్రహ్మణ్యం పట్టుదలతో స్వయంకృషితో అంచలంచెలుగా ఎదిగారని వారు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు .షోరూం అధినేత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ కొత్త వెర్షన్ బండ్లలో ఉన్నటువంటి ప్రత్యేకతలను వివరించారు. ఫ్రీ హాండ్స్ తో మొబైల్ ని ఆపరేట్ చేయవచ్చని దాని ద్వారా యాక్సిడెంట్ ను నీవారించవచ్చు అన్నారు. టిసిఎస్ వలన యాంటీ స్కిడ్ సిస్టం ఉంటుందని తెలియజేశారు. కొనుగోలు చేసిన కొనుగోలుదారులకు కూలర్ ను బహుమతిగా అందజేస్తున్నట్టు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ సభ్యులు, షోరూం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట, దేవాదాయ భూములు ఆక్రమించుకోలేదని

రాజనాల బండపై ప్రమాణం చేద్దామా!

- కంగుంది శివకుమార్

చౌడేపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ, శెట్టిపేట రెవిన్యూ సర్వే నెంబర్ 172లో 25.15 ఎకరాల జమ్మికుంటను ఆక్రమించారని సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కంగుంది శివకుమార్ శుక్రవారం చౌడేపల్లిలో గల ఒ స్వచ్ఛంద సేవా సంస్థలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తమ అధికార బలంతో చౌడేపల్లి మాజీ మండలాధ్యక్షుడు రెడ్డి ప్రకాష్ ఆక్రమించుకున్నాడని వివిధ పత్రికల్లో వార్తాకథనాలు వస్తున్నాయి. ఈ ఆక్రమణ పైన ఒక పత్రికా విలేకరి వార్తాకథనాలు రాశాడని అతన్ని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్ననూ, రెవిన్యూ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండటం ఏమాత్రము సమంజసం కాదు.అంటే రెవిన్యూ అధికారులు తమ విధినిర్వహణ సక్రమంగా పనిచేయడం లేదని ఇట్లే తెలిసిపోతుంది. కావున రెవిన్యూ అధికారులు వెంటనే జమ్మికుంట చెరువును సర్వే చేసి, చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని శివ కుమార్ డిమాండ్ చేశారు. జమ్మికుంట, చౌడేపల్లిలో గల దేవాదాయ భూముల ఆక్రమణపైన సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సహాచట్టం ధరఖాస్తులు మా సంఘ సభ్యులు చేస్తామని, అవినీతి పరుల ఆటలు కట్టిస్తామని, నిజాయితీగా వార్తలు రాస్తే జర్నలిస్టును బెదిరిసారా, అతడి ఓనర్‌కు చెప్పి షాపు ఖాళీ చేయమంటారా, పరువునష్టం దావా వేస్తామని బెదిరిస్తారా అంటూ మండిపడ్డాడు. చౌడేపల్లి మాజీ యం.పి.పి రెడ్డి ప్రకాష్,అతని కుమారుడు శ్రీరాం భరత్ వరుణ్,అతని అనుచరులు లక్ష్మిపతి స్వామి,టీచర్ మురళీ, సుధాకర్, కడియాల ఉమాపతి, అనీల్, రామాంజిలు దేవుడి భూములు, ఆక్రమించలేదని, మేము ఎవరికి మద్దత్తు ఇవ్వలేదని, రెడ్డిప్రకాష్, భరత్ వరుణ్ జమ్మికుంటను ఆక్రమించుకోలేదని రాజనాల బండమీద ప్రమాణం చేయడానికి సిద్దమా? ప్రమాణం చేసిన తర్వాత విచారణ చేయిద్దాం.అంటే చౌడేపల్లి లో దళితులు అభివృద్ధి చెందకూడదా? చౌడేపల్లి మేజర్ పంచాయతీ పై ఇక అడుగడుగునా సమాచార హక్కు చట్టం 2005 ను ఉపయోగిస్తామని హెచ్చరించాడు. వెంటనే విచారణ,సర్వే చేయకపోతే ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని ఆయన అన్నారు.

శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

తిరుమల, మేజర్ న్యూస్: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తమిళనాడు రెవెన్యూ శాఖ మంత్రి కే కే ఎస్ ఎస్ ఆర్ రామచంద్రన్, ఏపీ హైకోర్ న్యాయమూర్తి జస్టిస్ విఆర్కె కృపాసాగర్, టిడిపి నాయకులు అనగాని సత్యప్రసాద్, ఏలూరు సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్లు, మహారాష్ట్ర స్పోర్ట్స్ మినిస్టర్ సంజయ్ బ్యాన్సోడ్, ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ రవి శంకర్‌లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామివారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు.

రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: మండలంలోని డిఎం పురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చెందిన కీ.శే .వి. సంజీవ్ మందడి 7 వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రాస్ వృద్ధాశ్రమ నందు కుమార్తెలు గురవమ్మ, ముని లక్ష్మి, వారు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు భీమారావు ఉపాధ్యాయులు, మోహన్ కృష్ణ మనవాళ్లు కార్తీక్ , కాశీనాథ్, ద్రాక్షాయణి, కృష్ణమూర్తి వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీట్లు అందించడం జరిగింది.

రామచంద్రపురం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి

తొట్టంబేడు మేజర్ న్యూస్: తొట్టంబేడు మండలం రామచంద్రాపురం వద్ద గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు సుమారు 60 సంవత్సరాలు వడదెబ్బకి చనిపోవడం జరిగింది. ఎవరైనా ఇతనిని గుర్తు పట్టిన యెడల శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. సంఘటన స్థలంలో ఒక సైకిల్ ఉన్నది. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు.